సూర్య
www.suryaa.com

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

సోమవారం,17 మార్చి 2025 8


## ఉన్నత విద్యకు పది తొలి మెట్టు

కొమ్మన జనార్ధనరావు

2లో..



## కార్మికుల శ్రేయస్సుకు కూటమి ప్రభుత్వం

# ఎల్లవేళలా కట్టుబడి ఉంటుంది







- కార్మికుల భద్రతతోనే వికసిత్ భారత్, స్వర్ణాంధ్రప్రదేశ్ కల సాకారం
- స్నేహపూర్వక వాతావరణంలో పరిశ్రమలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం
- కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

**ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** కార్మిక లోకపు కల్యాణానికి శ్రామిక లోకపు సౌభాగ్యానికి కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా కట్టుబడి ఉందని, పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల భద్రత, ఆరోగ్యానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందిని రాష్ట్ర కార్మిక ఫ్యాక్టర్సీ, బాయిలర్స్ ఇన్సూరెన్స్,మెడికల్‌సర్వీస్‌శాఖల మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఆదివారం కాకినాడ వాకలపూడి పెద్దాపురం ఇండస్ట్రీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 54వ జాతీయ భద్రత వారోత్సవాలు పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్రకార్మిక,ఫ్యాక్టర్సీ,బాయిలర్స్ ఇన్సూరెన్స్, మెడికల్ సర్వీస్ శాఖల మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్యఅతిథిగా హాజరై అవగాహన ర్యాలీని జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కోరమండల్, ఓఎన్జిసి, రిలయన్స్, జెమిని ఇడుపులయిల్స్, రైస్ మిల్స్ అసోసియేషన్స్, ఇతర వివిధపరిశ్రమల్లో పనిచేస్తున్న సిబ్బంది, కార్మికులతో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. కాకినాడ రాజా ట్యాంక్ – వివేకానంద పార్కు వద్ద నుంచి ప్రారంభమైన ఈ అవగాహన ర్యాలీ వివేకానంద పార్క్, మెయిన్ రోడ్డు మీదుగా ఎస్ఆర్ఎంటీ ఫంక్షన్ హాలు వరకు సాగింది. డిపార్ట్మెంట్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఎంటీ హాల్ ఆవరణంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రారంభించారు. మిషన్ గార్డింగ్, విద్యుత్ భద్రత, పరిశ్రమల్లో అత్యవసర సమయాల్లో వినియోగించి వాహనాలు, ట్యాంక్ ఫామ్ భద్రత కొరకు సెన్సార్లు వినియోగం,అమ్మోనియా రిఫ్రిజిరేషన్‌భద్రత, పరిశ్రమ ల్లో పని చేస్తున్న కార్మికులు సేఫ్టీ పరికరాల స్టాల్స్‌ను ఈ సందర్భంగా మంత్రి పరిశీలించి, పరికరాలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ఎంటీ ఫంక్షన్ హాల్‌లో

- తరువాయి 2లో..



## పరిశుభ్రతలో ప్రజలు

# భాగస్వామ్యం కావాలి

–కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

**కొవ్వూరు,మేజర్‌న్యూస్ :** వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం కొవ్వూరు పట్టణంలోని పదో వార్డు నూకాలమ్మ గుడి వీధి లో డ్రైనేజీ స్లాబ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుమాట్లాడుతూ కొవ్వూరు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లోనూ అభివృద్ధి పనులను చేయడం జరుగు తుందని, దీనిలో భాగంగా ఐదు లక్షల రూపాయలు వేయంతో పదో వార్డులో డ్రైనేజీ స్లాబ్ శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని, పదో వార్డ్ కౌన్సిలర్ బత్తి నాగరాజు 11వ వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి మురళీకృష్ణ, భారతీయ జనతా పార్టీ నాయకులు బోడపాటి ముత్యాలరావు,ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ వేమగిరి వెంకట్రావు,జొన్నలగడ్డ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## అన్నివేళలా వైద్యులు ప్రజలకు

# అందుబాటులో ఉండాలి

– ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి సుభాష్




**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు అన్ని సమయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచంద్రపురం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని మంత్రి సుభాష్ శనివారం రాత్రి 11.40 గంటల ప్రాంతంలో ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరాతీశారు. ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్యూటీ డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉండడంతో ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు

- తరువాయి 2లో..

# కాకినాడ వేదికగా పి.ఎం.జె. జ్యువెల్స్ నూతన స్టోర్ ప్రారంభం








– కొత్త అవుట్‌లెట్‌ను ప్రారంభించిన కాకినాడ ఎమ్మెల్యే వనమడి వెంకటేశ్వరరావు

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రియమైన ఫైన్ జ్యువెల్లరీ బ్రాండ్ అయిన పి.ఎం.జె. జ్యువెల్స్ కాకినాడలో తన కొత్త షోరూమ్‌ను ప్రారంభించింది. కాకినాడ ఎమ్మెల్యేవనమడి వెంకటేశ్వరరావు తో పాటు ఆంధ్రా బిజినెస్ హెడ్ హైదర్ అలీ, పి.ఎం.జె. జ్యువెల్స్ క్లస్టర్ మేనేజర్ షేక్ గాలి షరీఫ్, పి.ఎం.జె. జ్యువెల్స్ కాకినాడ స్టోర్ హెడ్ పెద్దోజు శేషగిరి కూడా ఈఅవుట్‌లెట్‌ను ప్రారంభించారు. ఈ ఎలైట్ షోరూమ్ నమ్మకమైన పి.ఎం.జె.కస్టమర్లతో నిండిపోయింది,ఈసందడితో ప్రారంభోత్సవ కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. కాకినాడ కస్టమర్ల విభిన్న అభిరుచులను, ఆభరణాల సాంగిత్యాన్ని తీర్చడానికి స్టోర్ జాగ్రత్తగా క్యూరేట్ చేయబడింది. ముఖ్యంగా వజ్రాలు, బంగారం విలువైన స్టోన్స్‌తో సహా విస్తృత శ్రేణి డిజైన్‌లను అందిస్తుంది. పి.ఎం.జె. యొక్క అత్యుత్తమమైన, ఇంతకు ముందు చూడని డిజైనర్ ఆభరణాలు, హస్తకళ సృజనాత్మక ఆభరణాలు, వివాహ ఆభరణాలతో పాటు అన్ని వేడుకలకు అనువైన తేలికైన వస్తువులు ఈ సేకరణలో ప్రదర్శించబడ తాయి. తాజాదనంతో అత్యుత్తమమైన,గతంలో ఎరుగని డిజైనర్ డైమండ్ బ్రైడల్ ఆభరణాల అద్భుతమైన శ్రేణిని అందిస్తామని స్టోర్ హామీ ఇచ్చింది. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా కాకినాడ ఎమ్మెల్యే వనమడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. పి.ఎం.జె. జ్యువెల్స్‌ను కాకినాడలోకి విస్తరించడం ఆనందంగా ఉందని, ఆభరణాలను నాణ్యత, హస్తకళ పట్ల వారి నిబద్ధత ప్రశంసనీయం అన్నారు. "ఈ కొత్త స్టోర్ కాకినాడతో పాటు చుట్టుపక్కల ప్రజలకు ఆభరణాల

- తరువాయి 2లో..

# కార్మికుల శ్రేయస్సుకు కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా కట్టుబడి ఉంటుంది

జరిగిన సమావేశంలో మంత్రి వాసంశెట్టి సుభాష్.. ఏపీ ఫ్యాక్టరీస్ డైరెక్టర్ డి.చంద్ర శేఖర్ వర్మ, ట్రైనీ కలెక్టర్ హెచ్ఎస్ భావన, జిల్లా అగ్నిమాపక అధికారి పీవీఎస్ రాజేష్ వివిధ పరిశ్రమల ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. రైస్ మిల్లులో భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కర్మాగారముల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన రైస్ మిల్లులు- భద్రత పుస్తకాన్ని మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 54వ జాతీయ భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని కార్మికులతో పాటు సామాన్య ప్రజానీకంలో కూడా భద్రత పట్ల అవగాహన కల్పించే మహత్తరమైన బాధ్యతను తమపై వేసుకుని ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి ముందుకొచ్చానన్నారు. ఈకార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించిన ఐఎఎల్ఏ వాకలపూడి, ఐఏఎల్ఏ పెద్దాపురం ఇండస్ట్రీస్ అసోసియేషన్ ప్రతినిధులకు, జిల్లా ఫ్యాక్టరీస్ అధికారులను మంత్రి ఈసందర్భంగా అభినందనలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ వారోత్సవాలలో భాగంగా కేవలం కార్మికులకే కాకుండా సామాన్య ప్రజానీకానికి, విద్యార్థులందరికీ కూడాభద్రత పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో పాఠశాలల్లో విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. 54వ జాతీయ భద్రత వారోత్సవాలను వికసిత్ భారత్‌కి భద్రతా మరియు క్షేమం చాలా కీలకం అనే నినాదంతో ప్రారంభించడం జరిగిందన్నారు. కార్మికులు భద్రంగా ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్రం భద్రంగా ఉంటుందని, కార్మికుల భద్రతతోనే వికసిత్ భారత్, స్వర్ణాంధ్రప్రదేశ్ కల సాకారం అవుతుందని అని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఈ కలను నిజం చేసే బాధ్యత అన్ని పరిశ్రమల యాజమాన్యాలు, కార్మికులు, అధికారులపైన ఉందన్నారు. ప్రతి పరిశ్రమలోను భద్రత సెన్సార్‌ను ఏర్పాటు చేయాలన్నారు. కార్మికులందరూ తప్పనిసరిగా సేఫ్టీ కిట్స్ వేసుకునే పని ప్రాంతాల్లో తిరగాలన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలు గురించి సలహాలు ఇవ్వడానికి వసుధ మిశ్రా నేతృత్వంలో ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ కమిటీ రిపోర్ట్ ఆధారంగా అన్ని భద్రతా చర్యలను తూచా తప్పకుండా పాటించేలా చర్యలు తీసుకుంటామాన్నారు. ఈ రకంగా యాజమాన్యాలు, కార్మికులు, ప్రభుత్వ యంత్రాంగము అందరూ కలిసి జీరో యాక్సిడెంట్స్ అనే నినాదంతోనే ముందుకు వెళ్లాల్సిందిగా మంత్రి కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ మంత్రి వాసంశెట్టి ధన్యవాదాలు తెలిపారు. కాకినాడ పట్టణంలో బధిర విద్యార్థులను దత్తత తీసుకోవడంతోపాటు భవనం మరమ్మత్తులు, అదనపు గది నిర్మాణానికి ముందుకు వచ్చిన జెమినీ యుబిల్స్ యాజమాన్యాన్ని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. 54వ జాతీయ భద్రత వారోత్సవాలు పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా జ్ఞాపికలు, ప్రశంస పత్రాలు అందజేశారు.

కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ డి.రాధాకృష్ణ, ఇన్స్పెక్టర్ ఏ.మురళీకృష్ణ, కాకినాడ జిల్లా కార్మిక శాఖ అదనపు కమిషనర్ బుల్లిరాణి, పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్. గణపతి, జిల్లా బాయిలర్స్ ఇన్స్పెక్టర్ రాంబాబు, వాకలపుడి, పెద్దాపురం ఇండస్ట్రీస్ అసోసియేషన్ ప్రతినిధులు, వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్స్ నిషేధం







కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పర్యావరణ పరిక్షణకు ప్లాస్టిక్ క్యారీబ్యాగ్ నిషేధం మీద అవగాహన కల్పించడానికి అవగాహన ర్యాలీ కార్యక్రమం చేపట్టినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థినులు రోడ్‌సైడ్ వెండర్స్‌కు, చిన్న చిన్న దుకాణాల వారికి ప్లాస్టిక్ బ్యాగ్స్ వాడడం వల్ల వచ్చే దుష్పరిణామాలను వివరించారని, ప్లాస్టిక్ క్యారీబ్యాగ్స్ బదులుగా క్లాత్ క్యారీబ్యాగ్స్ వాడలని సూచించడం అభినందనీయం అని అన్నారు. ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ ప్లాస్టిక్ క్యారీబ్యాగ్స్ నిషేధం అవశ్యకతను విద్యార్థినులకు వివరించారు. ఈ నిషేధం కార్యక్రమంలో భాగస్వాములు అయిన విద్యార్థినులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్-1 ప్రోగ్రాం ఆఫీసర్ ఎమ్.శ్రీనివాస్ మరియు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

## కాకినాడలో ఈ నెల 17న సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమం జిల్లా స్థాయిలో ఈ నెల 17 న కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఉదయం 10:00 గంటల నుంచి 01:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. మండల స్థాయిలో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు అందరూ విధిగా ఉదయం 9:30 గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

## నేడు పాడా కార్యాలయంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం

**- పాడా పీడి ఎ.చైత్ర వర్షిణి**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమం నేడు అనగా ఈ నెల 17 న పిఠాపురం పాత బస్టాండ్ వద్ద గల పా డా కార్యాలయంలో ఉదయం 10:00 గంటల నుంచి 01:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని పాడా పీడి ఏ.చైత్ర వర్షిణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి పిఠాపురం అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని పాడా పిడి ఆదేశించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనిం చాలని ఆమె కోరారు.

## కోడిపందాలు దాడిలో ముగ్గురు వ్యక్తుల అరెస్టు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఐపిఎస్ వారు జిల్లాలో ఎక్కడా ఎటువంటి కోడిపందాలు కానీ గుండాటలు గాని జూదములు గాని జరుగకుండా కఠిన ఘటన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

జగ్గంపేట రఘునందన్ రావు మరియు వారి సిబ్బంది మన్యం వారి పాలెం శివారులో కోడిపందాలు ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద రెండు పుంజులు రెండు కత్తులు, 1020/- రూపాయల నగదు స్వాధీన చేసుకొని కేసు నమోదు చేయడం జరిగింది. ఎవరైనా జూద క్రీడలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. జగ్గంపేట సర్కిల్ స్పెక్టర్ ఆర్ కె శ్రీనివాస్ తెలిపారు.


## కాకినాడ వేదికగా పి.ఎం.జె. జ్యువెల్స్ నూతన స్టోర్ ప్రారంభం

**మొదటిపేజి తరువాయి**

షాపింగ్ అనుభవాన్ని మరింత పెంచుతుందని నేను నమ్ముతున్నాను" అని అన్నారు.

పి.ఎం.జె. జ్యువెల్స్ క్లస్టర్ మేనేజర్ షేక్ గాలి షరీఫ్ మరియు కాకినాడ స్టోర్ హెడ్ పెద్దోజు శేషగిరి తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.."పి.ఎం.జె. జ్యువెల్స్ ప్రసిద్ధి చెందిన వ్యక్తిగత ఎంపికలకు అనువైన ఆతిథ్యాన్ని అనుభవించడానికి మేము ప్రతిఒక్కరినీ స్వాగతిస్తున్నాము. కాకినాడలోని మా కొత్త స్టోర్.. పి.ఎం.జె. జ్యువెల్స్ సంవత్సరాలుగా నిర్మించిన వారసత్వాన్ని ప్రతిబింబిస్తుంది" అని అన్నారు. ఈ కొత్త స్టోర్ పి.ఎం.జె. జ్యువెల్స్ విస్తృత విస్తరణలో భాగం., ఇందులో దక్షిణ భారతదేశంతో పాటు యుఎస్ఎ అంతటా తన ఉనికి పొందించుకుంది. పి.ఎం.జె. జ్యువెల్స్‌లోని డిజైన్‌లు భారతీయ స్వర్ణకారుల అద్భుతమైన కళాత్మక నైపుణ్యాలను ప్రదర్శిస్తాయి. ప్రారంభోత్సవం సందర్భంగా స్టోర్‌ను సందర్శించిన పి.ఎం.జె. యొక్క విశ్వసనీయ కస్టమర్లు, ప్రదర్శనలో ఉన్న కొత్త డిజైన్‌లను అన్వేషించడానికి, ఆస్వాదించడానికి ఆసక్తి చూపించారు.

## ఉన్నత విద్యకు పది తొలి మెట్టు :కొమ్మన జనార్ధనరావు



**ఐ.పోలవరం,మేజర్‌న్యూస్ :**ఉన్నత విద్యాభ్యాసానికి పది తొలి మెట్టు అని పదోతరగతి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మన జనార్ధనరావు అన్నారు. జి.మూల పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు అడ్డాల సతీష్ కుమార్ చారిటబుల్ ట్రస్టు తరుపున వారి సోదరులు ఉపేంద్ర, తల్లిదండ్రులు,స్నేహితులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు అవసరమైనటువంటి పరీక్ష అట్టలు,పెన్నులు తదితర సామాగ్రి అందజేసి విద్యార్థులందరును అభినందించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మన జనార్ధనరావు ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ చైర్మన్ కర్రి వెంకట పద్మావతి, గ్రామ పెద్దలు కాటం సత్తిరాజు,ఎంపీటీసీ మందపాటి భైరవ స్వామి, సర్పంచ్ పోతాబత్తుల చిన్న వెంకటరావు తదితరులు విద్యార్థులను ఆశీర్వదించి అభినందించారు. అడ్డాల సతీష్ కుమార్ చారిటబుల్ ట్రస్టు వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

## అన్నివేళలా వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**మొదటిపేజి తరువాయి**

అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రాష్ట్రంలోని పలుచోట్ల ప్రభుత్వాసుపత్రులపై విమర్శలు వస్తుండడంతో మంత్రి సుభాష్ ఆకస్మిక తనిఖీకి ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రభుత్వాసుపత్రులకు పేదలే అధికంగా వైద్యం కోసం వస్తారని, అటువంటి వారికి పూర్తిస్థాయిలో వైద్యం అందించాల్సిన కనీస బాధ్యత వైద్యులపై ఉంది అన్నారు. అన్ని సమయాల్లోనూ వైద్యులు అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

## భీమేశ్వర స్వామిని దర్శించుకున్న తమిళనాడు ప్రిన్సిపల్ సెక్రెటరీ



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** పంచారామ క్షేత్రం సామర్లకోట శ్రీ చాళుక్య కుమారా రామ భీమేశ్వర స్వామిని తమిళనాడు ప్రిన్సిపల్ సెక్రటరీ వెంకటేష్ ఆదివారం దర్శించుకున్నారు. శ్రీ స్వామి వారిని అమ్మ వారిని దర్శనం అనంతరం నంది మండపంలో ఆలయ వేదపండితులు సోమేశ్వర శర్మ, రాజా మరియు ఆలయ అర్చకులు వేంకట రమణ,సుందర రామయ్య, సత్యనారాయణ,ఆశీర్వాదించగా ఆలయ అధికారి బళ్ల నీలకంఠం వారిని దుశ్శాలువతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు మరియు స్వామి వారి చిత్రపటం అందచేసినారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన జాతీయస్థాయి సింపోజియం టెక్ ఫెస్ట్స్







**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్‌టియుకె ప్రాంగణంలో యుసిఇకెలోని ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ), మెకానికల్ ఇంజనీరింగ్ (ఎంఈ), ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసిఈ), కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ (సిఎస్ఈ), పెట్రోలియం ఇంజనీరింగ్ & కెమికల్ ఇంజనీరింగ్ (పిఇ&సిఈ) విభాగాల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయస్థాయి సింపోజియం టెక్‌ఫెస్ట్స్ ఆదివారం సాయంత్రంతో ముగిసాయి. ఈఈఈ విభాగం సెమినార్ హాలు నందు ఎన్‌కర్సో-2కె25, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం సెమినార్ హాలు నందు టార్క్-2కె25, ఈసిఈ విభాగం గ్యాలరీ హాలు నందు ఎస్పార్క్జ-2కె25, అలూమ్ని ఆడిటోరియం నందు సిఎస్ఈ విభాగం ఫెస్ట్ జైగెస్ట్-2కె25, పిఈ&సిఈ సెమినార్ హాలు నందు ఎస్‌పిఈ ఇంధన్-2కె25 ఫెస్ట్ ముగింపు కార్యక్రమాలను నిర్వహించారు.ముందుగా ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్‌కె .ప్రసాద్, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్ రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.జివిఎస్ఆర్.దీక్షితులు, విభాగాధిపతులు, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లతో కలిసి ఈఈఈ, మెకానికల్ ఇంజనీరింగ్, ఈసిఈ, సిఎస్ఈ, పిఇ&సిఈ విద్యార్థులకు టెక్‌ఫెస్ట్‌లో భాగంగా నిర్వహిస్తున్న బ్రిడ్జ్ బిల్డింగ్, రోబో కార్, ఎలక్ట్రిక్ వెహికల్స్ ఛార్జింగ్ స్టేషన్స్, బయోమెట్రిక్ యాక్సిస్, మోటార్ సైకిల్ సెక్యూరిటీ సిస్టమ్, రోబోటిక్స్, సోలార్ ఎలక్ట్రిక్ వెహికల్స్, వర్చువల్ రియాల్టీ వర్క్‌షాప్, గూగుల్ క్లౌడ్ స్టోరేజ్ వర్క్‌షాప్, సైబర్ సెక్యూరిటీ వర్క్‌షాప్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో, డ్రోన్ ప్రజంటేషన్, హాకథాన్, స్పాట్ ఈవెంట్స్‌ను సందర్శించి విద్యార్థులు చేపట్టిన ప్రాజెక్ట్ వివరాలను తెలుసుకుని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఐఐఐపి&టి డైరెక్టరేట్ మరియు యుసిఇకె ఈసిఈ విభాగం ఆధ్వర్యంలో కోయంబత్తూర్‌లోని జీకర్స్ ఎంప్లాయిమెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో జాతీయ స్థాయి ఎస్పార్క్జ-2025 టెక్నికల్ సింపోజియంలో భాగంగా మూడు రోజులపాటు "రోబోటిక్ అప్లికేషన్‌ల కోసం కస్టమ్ ఎంబెడెడ్ బోర్డ్‌ను అభివృద్ధి చేయడం" అనే అంశంపై యుసిఇకె ప్రిన్సిపాల్ ఆఫీస్ సెమినార్ హాలు నందు విద్యార్థులకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్‌కె.ప్రసాద్ మాట్లాడుతూ వినూత్న కార్యక్రమాలకు, నూతన ఆలోచనలకు ఇటువంటి కార్యక్రమాలు మంచి వేదికగా నిలుస్తాయన్నారు. విద్యార్థులు ఇటువంటి జాతీయస్థాయి సింపోజియంలలో పాల్గొని మేధావులతో మేథోమథనం చేసి జ్ఞానసముపార్జన చేసినట్లయితే ఉన్నతస్థాయికి ఎదగవచ్చునన్నారు. అనంతరం టెక్నికల్ సింపోజియంలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అతిథులు బహుమతులు, సర్టిఫికెట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమాలలో డైరెక్టర్‌లు, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.జివిఎస్ఆర్.దీక్షితులు, విభాగాధిపతులు, అధ్యాపకులు, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లు, స్టూడెంట్ కో-ఆర్డినేటర్లు, జెఎన్‌టియుకె మరియు అనుబంధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మెటల్ అక్రమ తవ్వకంలో పాల్గొన్న మూడు కంప్రెసర్లు మరియు రెండు ట్రిప్పర్లను స్వాధీనం



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** దేచెర్ల గ్రామంలోని సర్వేనెంబర్ 84 వద్ద మెసర్స్ కే.వి.ఆర్ స్టోన్ క్రషర్ ద్వారా రోడ్డు మెటల్ అక్రమ తవ్వకంలో పాల్గొన్న మూడు కంప్రెసర్లు మరియు రెండు ట్రిప్పర్లను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా మైన్స్ శాఖ సహాయ సంచాలకులు డి.ఫణి భూషణ్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలియచేసారు. సీజ్ చేసిన వాహనాలను సేఫ్ కస్టడీ కోసం స్టేషన్ హౌస్ ఆఫీసర్ కొవ్వూరుకు అప్పగించడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో సర్వేయర్ శ్రీనివాస్‌తో కలిసి పాల్గొన్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న వాహనాలను పోలీసు స్టేషన్‌కు తరలించడం జరిగిందన్నారు.

# వృథాగా పడివున్న భూరక్ష సర్వే రాళ్లు

- గ్రామాల్లో ఎక్కడికక్కడ గుట్టలుగా దర్శనం
- ప్రజాధనం రాళ్లపాలు అంటూ విమర్శలు

**కొత్తపేట, మేజర్ న్యూస్ :** భూ రీసర్వే పూర్తిచేసి హద్దుల్లో నాటడానికి ఉద్దేశించిన వైఎస్ఆర్ జగనన్న భూరక్ష పథకం సర్వే రాళ్లు నేడు దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి.రీసర్వే జరిగిన గ్రామాల్లో ఈ రాళ్లు ఎక్కడపడితే అక్కడ గుట్టలుగా పడి ఉన్నాయి.మండలంలోని రెవెన్యూ గ్రామాలు రీసర్వే ప్రక్రియ చేపట్టారు.మండలంలో10,690 రాళ్లు సిద్ధం చేశారు.క్షేత్రస్థాయికి వచ్చేసరికి సగానికి పైగా రాళ్లు గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్నాయి.గ్రానైట్ ఫ్యాక్టరీల యజమానులు వ్యయ ప్రయాసలకోర్చి వీటిని తయారు చేశారు.

అధికారుల ఒత్తిడి మేరకు రాళ్లు నాటాలని సిబ్బంది వెళ్లినా కొంతమంది రైతులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. సక్రమంగా జరగకపోవడం,శాస్త్రీయత లేకపోవడం,గతంలోరైతుల అభ్యంతరాలతో అడ్డంకులు ఏర్పడ్డాయి.దీంతో ఆ రాళ్ళను ఏం చేయాలో తెలియక




అధికారులు తలలు పట్టుకున్నారు. దీంతో గ్రామసమీపంలోని పొలాలు, రహదారుల పక్కన రాళ్లు గుట్టలుగా వదిలేశారు.వీటిని కొందరు స్థానికంగా నిర్మాణాలకు,ఇతర అవసరా లకు తీసుకువెళ్తున్నారంటూ ఆరోపిస్తున్నారు.రైతుల భూములు హద్దుల్లో అవి కూడా వివాదం లేనిచోట మాత్రమే అక్కడక్కడ రాయి నాటారు.

## బెండపూడి గ్రామంలో చెత్తను క్లీన్ చేయించిన పంచాయతీ కార్యదర్శి



**తొండంగి, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తొండంగి మండలం బెండపూడి గ్రామం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి స్వచ్చాంధ్ర పేరుతో రాష్ట్రంలోని రోడ్ల మీద చెత్తను క్లీన్ చేసే కార్యక్రమానికి ప్రతి మూడో శనివారం శ్రీకారం చుట్టిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా, తొండంగి మండలం, బెండపూడి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి మధు శేఖర్ దగ్గరుండి వర్కర్స్‌తో క్లీన్ చేయించడం జరిగింది.

## వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి రూ.మూడు లక్షల విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి ఆదివారం రాజమండ్రికి చెందిన దుడ్డుపూడి శ్రీధర్, పద్మజ దంపతులు మూడు లక్షలు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు స్వామివారి చిత్రపటం అందించారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో అమరజీవికి పొట్టి శ్రీరాములుకి ఘన నివాళి



**కాకినాడ,మేజర్‌న్యూస్:** అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయ ంతి సందర్భంగా కాకినాడ జిల్లా పోలీస్ కార్యాల యంలో కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ పొట్టి శ్రీరాములు చిత్రపటాన్ని పుష్ప మాలాంకృతం చేసి, అంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో అదనపు ఎస్పి పరిపాలన ఎం.జె.వి. భాస్కరరావు, డీఎస్పీ ఎఆర్ శ్రీహరిరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మిక నేత వాసంశెట్టి సూర్యారావు 6వ వర్ధంతి ఘన నివాళులు



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కార్మిక నేత, వాసంశెట్టి సూర్యారావు 6వ వర్ధంతి సందర్భంగా కాకినాడ రూరల్ మండలం, వలస పాకల గ్రామం, సుందరయ్య కాలనీలో సూర్యారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం రూరల్ కన్వీనర్ తిరుమలశెట్టి నాగేశ్వరరావు, చింతపల్లి అజయ్ కుమార్ మాట్లాడుతూ కార్మిక నేతగా, ఎన్జీవో నాయకులుగా, కమ్యూనిస్టు నాయకుడిగా, ప్రజా నాయకులుగా పనిచేశారన్నారు. ఇంద్రపాలెం గ్రామంలో జన్మించి ఉద్యమ నేతగా ఎదిగారన్నారు. వలస పాకల గ్రామంలో సుందరయ్య కాలనీ నిర్మాణంలో అనేక ఉద్య మాలలో ముందుండి నడిపించిన నాయకుడు సూర్యరావు అన్నారు. సూర్యరావు స్ఫూర్తితో కార్మిక, కర్షక ఉద్యమాలను ఉధృతంగా నడపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కాకినాడ రూరల్ కార్యదర్శి టి. రాజా, కార్యకర్తలు సత్యనారాయణ, రాంబాబు, సంగీతరావు, నూకరాజు, త్రిమూర్తులు, సాల్మన్ రాజ్, సింహాద్రి, సత్తిబాబు, అనిల్, యేసు, సాయి, నిత్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక లోకపు కల్యాణానికి శ్రామిక లోకపు సౌభాగ్యానికి కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా కట్టుబడి ఉంటుంది

- కార్మికుల భద్రతతోనే వికసిత్ భారత్, స్వర్ణాంధ్రప్రదేశ్ కల సాకారం
- స్నేహపూర్వక వాతావరణంలో పరిశ్రమలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం..
- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్




**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో (రాజమహేంద్రవరం) :** కార్మిక లోకపు కల్యాణానికి శ్రామిక లోకపు సౌభాగ్యానికి కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా కట్టుబడి ఉందని, పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల భద్రత, ఆరోగ్యానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందిని రాష్ట్ర కార్మిక ఫ్యాక్టరీస్, బాయిలర్స్ ఇన్సూరెన్స్, మెడికల్ సర్వీస్ శాఖల మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఆదివారం కాకినాడ వాకలపూడి పెద్దాపురం ఇండస్ట్రీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 54వ జాతీయ భద్రత వారోత్సవాలు పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీస్, బాయిలర్స్ ఇన్సూరెన్స్, మెడికల్ సర్వీస్ శాఖల మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్యఅతిథిగా హాజరై అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కోరమండల్, ఓఎన్జిసి, రిలయన్స్, జెమిని ఇడుపులయిల్స్, రైస్ మిల్స్ అసోసియేషన్స్, ఇతర వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న సిబ్బంది, కార్మికులతో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. కాకినాడ రాజా ట్యాంక్ –వివేకానంద పార్కు వద్ద నుంచి ప్రారంభమైన ఈ అవగాహన ర్యాలీ వివేకానంద పార్క్, మెయిన్ రోడ్డు మీదుగా ఎస్ఆర్ఎంటీ ఫంక్షన్ హాలు వరకు సాగింది. డిపార్ట్మెంట్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఎంటీ హాల్ ఆవరణంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రారంభించారు. మిషన్ గార్డింగ్, విద్యుత్ భద్రత, పరిశ్రమల్లో అత్యవసర సమయాల్లో వినియోగించి వాహనాలు, ట్యాంక్ ఫామ్ భద్రత కొరకు సెన్సార్లు వినియోగం, అమ్మోనియా రిఫ్రిజిరేషన్ భద్రత, పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులు సేఫ్టీ పరికరాల స్టాల్స్ ను ఈ సందర్భంగా మంత్రి పరిశీలించి, పరికరాలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ఎంటీ ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో మంత్రి వాసంశెట్టి సుభాష్.. ఏపీ ఫ్యాక్టరీస్ డైరెక్టర్ డి.చంద్ర శేఖర్ వర్మ, ట్రైనీ కలెక్టర్ హెచ్ఎస్ భావన, జిల్లా అగ్నిమాపక అధికారి పీవీఎస్ రాజేష్ వివిధ పరిశ్రమల ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. రైస్ మిల్లులో భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కర్మాగారముల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన రైస్ మిల్లులు– భద్రత పుస్తకాన్ని మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 54 వ జాతీయ భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని కార్మికులతో పాటు సామాన్య ప్రజానీకంలో కూడా భద్రత పట్ల అవగాహన కల్పించే మహత్తరమైన బాధ్యతను తమపై వేసుకుని ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి ముందుకొచ్చానన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించిన ఐఎల్ఎ వాకలపూడి, ఐఎల్ఏ పెద్దాపురం ఇండస్ట్రీస్ అసోసియేషన్ ప్రతినిధులకు, జిల్లా ఫ్యాక్టరీస్ అధికారులను మంత్రి ఈ సందర్భంగా అభినందనలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యంగా జాతీయ భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని నా కార్మిక లోక కుటుంబ సభ్యులందరినీ నేరుగా కలుసుకోవడం తనకు చాలా ఆనందంగా ఉందని మంత్రి తెలిపారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచి ఈ రాష్ట్రంలో ఉన్న కార్మికులంతా నా కుటుంబ సభ్యుల గా భావిస్తున్నాను. నా కుటుంబ సభ్యుల భద్రత నా బాధ్యతగా భావిస్తున్నాని ఆయన పేర్కొన్నారు. అందుకే అందరికీ భద్రత పైన అవగాహన కల్పించే ఉద్దేశంతోనే ఈ భద్రతా వారోత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించిన ఆయన వివరించారు. ఈ వారోత్సవాలలో భాగంగా కేవలం కార్మికులకే కాకుండా సామాన్య ప్రజానీకానికి, విద్యార్థులందరికీ కూడా భద్రత పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో పాఠశాలల్లో విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. 54వ జాతీయ భద్రత వారోత్సవాలను వికసిత్ భారత్ కి భద్రతా మరియు క్షేమం చాలా కీలకం అనే నినాదంతో ప్రారంభించడం జరిగిందన్నారు. కార్మికులు భద్రంగా ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్రం భద్రంగా ఉంటుందని, కార్మికుల భద్రతతోనే వికసిత్ భారత్, స్వర్ణాంధ్రప్రదేశ్ కల సాకారం అవుతుందని అని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఈ కలను నిజం చేసే బాధ్యత అన్ని పరిశ్రమల యాజమాన్యాలు, కార్మికులు, అధికారులపైన ఉందన్నారు. పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల భద్రత, ఆరోగ్యం పట్ల యాజమాన్యాలు మరింత బాధ్యత తీసుకోవాలన్నారు. అందుకే రోజు తప్పకుండా భద్రతా ప్రతిజ్ఞను పాటించి దానిపైన అవగాహన కలిగించాలన్నారు. అలాగే భద్రత నియమాలని చాలా సరళమైన భాషలో కార్మికులందరికీ అర్థమయ్యేలా స్థానిక భాషలలో రూపొందించాలని మంత్రి సూచించారు. రసాయన పరిశ్రమల్లో పనిచేసే కార్మికులందరికీ రసాయనాల పట్ల, వాటి వలన జరిగే ప్రమాదాల పట్ల శిక్షణా తరగతులను నిర్వహించాలని, ప్రమాదాల్ని ముందుగానే పసిగట్టి నివారించేటట్లు టెక్నాలజీని వాడుకోవాలన్నారు. ప్రతి పరిశ్రమలోను భద్రత సెన్సార్ ను ఏర్పాటు చేయాలన్నారు. కార్మికులందరూ తప్పనిసరిగా సేఫ్టీ కిడ్స్ వేసుకునే పని ప్రాంతాల్లో తిరగాలన్నారు. మీరు అశ్రద్ధగా ఉంటే మీతో పాటు చుట్టుపక్కల కార్మికుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉందని గుర్తించాలన్నారు. మీరు క్షేమంగా తిరిగి రావాలని మీ కుటుంబం మీ కోసం వేయికళ్లతో ఎదురు చూస్తుందన్న విషయాన్ని కార్మికులు ఎప్పుడూ గుర్తుంచుకోవాలనీ మంత్రి గుర్తు చేశారు. ప్రాణాలతో చెలగాటం ఆడే ప్రదేశాల్లో సరదాలు చేయకూడదనీ కార్మికులకు మంత్రి హితవు పలికారు.

54వ జాతీయ భద్రత వారోత్సవాలు పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా జ్ఞాపికలు, ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ డి రాధాకృష్ణ, ఇన్స్పెక్టర్ ఏ. మురళీకృష్ణ, కాకినాడ జిల్లా కార్మిక శాఖ అదనపు కమిషనర్ బుల్లురాణి, పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్. గణపతి, జిల్లా బాయిలర్స్ ఇన్స్పెక్టర్ రాంబాబు, వాకలపుడి, పెద్దాపురం ఇండస్ట్రీస్ అసోసియేషన్ ప్రతినిధులు, వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు కృషితో ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి,ప్రాణాలర్పించి, అమరజీవైన మహాపురుషుడని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షుడు శ్రీఘాకోళ్ళపు బాబి కొనియాడారు.పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఆదివారం ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపం,సమితి రోడ్డు సెంటర్,బస్టాండ్ సెంటర్ లలో పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా గాంధీ బోధించిన సత్యము,అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కమిటీ చైర్మన్ డాక్టర్ పి.కృష్ణారావు,పొలిటికల్ వైస్ చైర్మన్ తమ్మన సాయిప్రసాద్,మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు ఎండూరి పవన్ కుమార్,యువజన సంఘం అధ్యక్షుడు కొత్త సుబ్బు, గమిడి ఆనంద్ శ్రీఘాకోళ్ళపు రాధాకృష్ణ, బొడ్డు కృష్ణ, తమ్మన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉభయ గోదావరి జిల్లాల కాంట్రాక్టర్ల సమావేశం

- కాంట్రాక్టర్ల ఇబ్బందులు గుర్తించి బిల్లులను వెంటనే విడుదల చేయాలి
- ఆర్ అండ్ బి ఎస్ఈ కార్యాలయాల వద్ద ధర్నాలు
- ఉభయ గోదావరి జిల్లాల కాంట్రాక్టర్ల అసోసియేషన్ సమావేశంలో నిర్ణయం




**రావులపాలెం, మేజర్ న్యూస్ :** ఎక్కడెక్కడో అప్పులు చేసి రోడ్లు భవనాలు నిర్మించామని వాటి బిల్లులు రావడం ఆలస్యం కావడంతో కాంట్రాక్టర్లు ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని కావున ప్రభుత్వం బిల్లులను వెంటనే విడుదల చేయాలని తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల బిల్డర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంఘం సభ్యులు కోరారు. రావులపాలెంలోని అసోసియేషన్ భవనంలో ఆదివారం రెండు జిల్లాలకు చెందిన కాంట్రాక్టర్లు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో బిల్లులు ఇవ్వకపోవడంతో పనులు నిలుపుదల చేశామని, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత నమ్మకంతో పనులు ప్రారంభించి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గుంతలు లేని రహదారులు కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా రాష్ట్రంలోని రహదారులకు మరమ్మత్తు పనులు పూర్తి చేసామన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉండడం వాస్తవమేనని కానీ తాము బయట అప్పులు తీసిన వచ్చి నిర్మాణాలు చేపట్టామని, ఆ అప్పులకు వడ్డీలు చెల్లిస్తున్నామని కావున ప్రభుత్వ అర్థం చేసుకుని ఈ నెలాఖరులకు పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరుతున్నామన్నారు. ప్రయారిటీ ప్రకారం కాకుండా కొంతమందికి మాత్రమే బిల్లులు విడుదల చేస్తున్నారని, ప్రయారిటీ ప్రకారం బిల్లులు విడుదల చేయాలని కోరుతున్నామన్నారు. తమ సమస్యలపై నిరసన తెలిపేందుకు ఈనెల 19వ తేదీన పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి మరియు మున్సిపాలిటీ ఎస్ ఈ కార్యాలయం వద్ద, 21న తూర్పుగోదావరి జిల్లా కాకినాడ పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి మరియు మున్సిపాలిటీ ఎస్ఈ కార్యాలయం వద్ద ధర్నాలు నిర్వహించి వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. బిల్లులు విడుదల చేయకపోతే ఒకటో తేదీన సమావేశమై తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.

# సమాజంలో ఉన్నతమైన సేవా దృక్పథంతో శివసాయిదామం సేవాసమితి



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** సమాజంలో ఉన్నతమైన సేవా దృక్పథాన్ని కలిగి అందరికీ సహాయాన్ని అందించాలని సంకల్పంతో శివ సాయి దామం సేవా సమితి ముందుకు సాగుతుందని సమితి ట్రెజరర్ నగలపాటి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం కొవ్వూరు పట్టణంలోని శ్రీ వాత్సల్య వృద్ధాశ్రమంలో వృద్ధులకు మరియు దొమ్మేరు ఆదరణ అందుల ఆశ్రమం అందులకు సుమారు 70 వేల రూపాయల విలువచేసే నిత్యవసర సరుకులను అందించారు.ఈ సందర్భంగా నగలపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించడంలో స్వచ్ఛంద సేవలు ఎన్ని ఉన్నప్పటికీ హిందూ ధార్మికతను కాపాడుతూ అందరికీ సహాయాన్ని అందించాలని సంకల్పంతో పనిచేస్తున్న శివ సాయి దామం సేవా సమితి సభ్యులు అభినందనీయులు అని అన్నారు. శివ సాయిదామం సేవా సమితి ద్వారా ప్రతి సంవత్సరం వాత్సల్య వృద్ధాశ్రమమునకు ఆదరణ అందుల ఆశ్రమమునకు నిత్యవసర వస్తువులను అందించడంతో పాటు వివిధ అవసరాలను గుర్తించి తగిన సహకారాలు అందించడంలో అందరికీ అందుబాటులో ఉండడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలోప్రెసిడెంట్ కసిరెడ్డి సీతారాం, సెక్రటరీ రెడ్డి తాతయ్య బాబు, ట్రెజరర్ నగలపాటి శ్రీనివాస్, సభ్యులు కోట్ల సత్తిపండు,సిహెచ్.గణేష్, వాలంటీర్స్ నారా సుబ్రహ్మణ్యేశ్వర రావు, ర్యాలీ శివ బ్రహ్మానందం, గాది రామకృష్ణ తదితర శ్రీ శివ సాయి దామం సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయం

**- జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి కదలి**




**అమలాపురం, మేజర్ న్యూస్ :** భాషా ప్రయుక్తరాష్ట్రాల ఏర్పాటు కోసం అమ రజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాల నాధికారి కదలి కాశీ విశ్వేశ్వరరావు పే ర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ నందు అమరజీవి పొట్టి శ్రీరాములు125 వ జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక కలెక్టరేట్ నందు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగం ఎనలేనిదన్నారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన పోరాట పటిమను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఆయన త్యాగఫలితంగా 1956 నవంబరు 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని కొనియాడారు. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు శ్రీరాములు ఆద్యులన్నారు.

తెలుగు రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములు జీవితం అందరికీ ఆదర్శ మన్నారు. ఆయన కృషితోనే తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిం దన్నారు మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణకు జీవితాంతం కృషిచేశారని, అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయ సాధన కోసం అందరం పునరంకి తమవుదామ న్నారు. తెలుగు వారందరూ నిత్యం స్మరించుకోదగిన మహనుభావుడు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన ఆత్మత్యాగం తెలుగువారి దృఢసంకల్పానికి నిదర్శన మన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి అర్పించారు. ఆయన స్వాతంత్ర్య సమరయోధుడని, మంచి ఉద్యోగం, ఆస్తిపాస్తులను వదిలేసుకుని దేశం కోసం పోరాడిన మహనీయుడని, మహాత్మాగాంధీజీకి ఇష్టమైన వ్యక్తని, 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభ వించాడన్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 3 సార్లు జైలుశిక్ష అనుభవించారన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది కృష్ణకాంత్, శేఖర్ ప్రదీప్, జి.రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుకలు

**- భాష ప్రయుక్త రాష్ట్రాలకు కోసం పోరాడిన మొట్టమొదటి వ్యక్తి పొట్టి శ్రీరాములు**

**- ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు)**

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుకలు జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం, వాసవి క్లబ్, వనిత క్లబ్, వాసవి బీటెక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) జగ్గంపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు అత్తులూరి నాగబాబు హాజరై పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 58 రోజులు అమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం కృషి చేసిన వ్యక్తి



పొట్టి శ్రీరాములు అని భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం పోరాడిన మొట్టమొదటి వ్యక్తి ఆయనేనని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో వాసవి డిస్ట్రిక్ట్ గవర్నర్ మానేపల్లి బంగార్రాజు, కొత్త శ్రీరామకృష్ణ, దారా శ్రీనివాస్, మానేపల్లి వీర్రాజు గుప్తా, బొండాడ జగన్నాథం, బొండా వీర సత్య, వి నాగసత్య, కంచర్ల బాబు, మానేపల్లి రామానుజ, ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్, వనిత క్లబ్, వాసవి బీటెక్ సభ్యులు పాల్గొన్నారు.

# వృథాగా పడివున్న భూరక్ష సర్వే రాళ్లు

**- గ్రామాల్లో ఎక్కడికక్కడ గుట్టలుగా దర్శనం**

**- ప్రజాధనం రాళ్లపాలు అంటూ విమర్శలు**

**కొత్తపేట, మేజర్ న్యూస్ :** భూ రీసర్వే పూర్తిచేసి హద్దుల్లో నాటడానికి ఉద్దేశించిన వైఎస్ఆర్ జగనన్న భూరక్ష పథకం సర్వే రాళ్లు నేడు దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. రీసర్వే జరిగిన గ్రామాల్లో ఈ రాళ్లు ఎక్కడపడితే అక్కడ గుట్టలుగా పడి ఉన్నాయి. మండలంలోని రెవెన్యూ గ్రామాలు రీసర్వే ప్రక్రియ చేపట్టారు. మండలంలో10,690 రాళ్లు సిద్ధం చేశారు. క్షేత్రస్థాయికి వచ్చేసరికి సగానికి పైగా రాళ్లు గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్నాయి. గ్రానైట్ ఫ్యాక్టరీల యజమానులు వ్యయ ప్రయాసలకోర్చి వీటిని తయారు చేశారు. అధికారుల ఒత్తిడి మేరకు రాళ్లు నాటాలని సిబ్బంది వెళ్లినా కొంతమంది రైతులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. సక్రమంగా జరగకపోవడం, శాస్త్రీయత లేకపోవడం, గతంలో రైతుల అభ్యంతరాలతో అడ్డంకులు ఏర్పడ్డాయి. దీంతో ఆ రాళ్లను ఏం చేయాలో తెలియక అధికారులు తలలు పట్టుకున్నారు. దీంతో గ్రామ సమీపంలోని పొలాలు, రహదారుల పక్కన రాళ్లు



గుట్టలుగా వదిలేశారు. వీటిని కొందరు స్థానికంగా నిర్మాణాలకు, ఇతర అవసరాలకు తీసుకువెళ్తున్నారంటూ ఆరోపిస్తున్నారు. రైతుల భూములు హద్దుల్లో అవి కూడా వివాదం లేనిచోట మాత్రమే అక్కడక్కడ రాయి నాటారు.

# నేడు 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' నిర్వహణ

**- ఆర్డీఓ శ్రీరమణి**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహణ జరుగుతుందని, ఆర్డీఓ కె. శ్రీరమణి తెలిపారు. కావున డివిజన్లోని 11 మండలాల పరిధిలో గల ప్రజలు ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సద్వినియోగం చేసుకోవలసినదిగా ఆమె తెలిపారు.

## కాండ్రకోటలో వైభవంగా 'పూలగరగ ఉత్సవం '



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం కాండ్రకోట నూకాలమ్మ కొత్త అమావాస్య జాతర మహోత్సవాలు పురస్కరించుకుని ముందుగా నిర్వహించే అమ్మవారి పూల గరగ ఉత్సవ కార్యక్రమాన్ని ఆలయ కార్య నిర్వహణ అధికారిని సౌజన్య, గూడా మాజీ డైరెక్టర్, మరియు టిడిపి నాయకులు ఎలిశెట్టి నాని ల ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం డప్పు వాయిద్యాలు బ్యాండ్ మేళాల మరియు బాణసంచా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. నెల రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతారు. ఉత్సవాల్లో భాగంగా గరగల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ఆసాదులు గరగలు పట్టుకుని గ్రామంలో తిరగగా భక్తులు గరగలపై అరటిపండ్లు విసిరి తమ మొక్కు నెరవేర్చుకున్నారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. ఈ కార్యక్రమం లో, ఎలిశెట్టి చక్ర ప్రకాష్, లొల్ల అన్నవరం, గవరసాన శివరామ కృష్ణ, మర్రీడి అప్పారావు, వరహాలు, సావిటి నాగేశ్వరరావు, కర్నాటక రామకృష్ణ, జోకా విష్ణు, జోకా శ్రీనివాసరావు, జోకా చిన్ననాయుడు, గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు, భక్తులు, దేవస్థానం సిబ్బంది సూపరింటెండెంట్ కామరాజు, మోహన్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## సెలవు రోజుల్లో పన్నులు చెల్లించవచ్చు

**- కమిషనర్ పద్మావతి**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పురపాలక సంఘంకు చెల్లించాల్సిన ఆస్తి, ఖాళీస్థ లాలు, నీటి పన్ను చెల్లింపులు సెలవు దినాల్లో కూడా చెల్లించవచ్చని, మున్సిపల్ కమిషనర్ కేవీ పద్మావతి ప్రకటనలో భాగంగా తెలిపారు. ఆమె తెలుపుతూ మున్సిపల్ ఆర్వో వేదుల చంద్రశేఖరం, ఆర్ ఐ గంగాధరం,ల ఆధ్వర్యంలో పన్నులు వసూలు పర్యవేక్షణ నిరంతరం నిర్వహించడం జరుగుతుందని ,పట్టణ ప్రజలు తమ పన్నులను ఉదయం 10 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు మున్సిపల్ క్యాష్ కౌంటర్ నందు చెల్లించ వచ్చని పేర్కొన్నారు. ఈనెల 31 వరకు నగర ప్రజలు తమ తమ అసెస్మెంట్లకు ఉన్న పన్నులు త్వరితగతిన చెల్లించి, వడ్డీ లేకుండా సకాలంలో చెల్లించాలని ఆమెకోరారు. కావున పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కమిషనర్ సూచించారు.

## గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకలలో భాగంగా "ఉచిత వైద్య శిబిరం"





**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** రాజమండ్రిలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకలలో భాగంగా రాష్ట్ర చిరంజీవి యువత ప్రధాన కార్యదర్శి ఏడిద బాబీ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ నగర్ (కలెక్టర్ ఆఫీసు వెనుక) "ఉచిత వైద్య శిబిరం"ను చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. విశిష్ట అతిథిగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు పాల్గొన్నారు. ముఖ్య అతిధులు మెగాస్టార్ చిరంజీవి మరియు వారి అభిమానులు చేస్తున్న అనేక సేవ కార్యక్రమలు సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకం అని తెలియజేశారు. కార్యక్రమం నిర్వహణకు సహకరించిన విజ్ఞన శివకునా అభినందనలు. కార్యక్రమంలో విజయ్ నాయుడు మరియు వెంకటేశ్వరరావు, వినయ్, ఈశ్వరరావు, బాలాజీ, వినోద్, శ్యామ్, దాము,విజయ్, వెంకటేష్ మరియు పెద్దసంఖ్యలో మెగాభిమానులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి



**సామర్లకోట,మేజర్‌న్యూస్:** తెలుగువారందరూ నిత్యం స్మరించు కోదగిన మహాను భావుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని పెద్దాపురం శాసన సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. ఆదివారం పొట్టి శ్రీరాములు జయంతి పురస్కరించుకుని సామర్లకోట పట్టణంలో మఠం సెంటర్ వద్ద వున్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఎమ్మెల్యే చినరాజప్ప పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ఆయన చేసిన ఆత్మ త్యాగం తెలుగువారి దృఢ సంకల్పానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, కంటే జగదీష్ మోహన్,అడబాల కుమార స్వామి,సరోజ వాసు, బులుసు వాసు, గోలి దొర బాబు, మంచెం సాయి,నూతలపాటి అప్పలకొండ పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు కృషితో ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు



**కొత్తపేట,మేజర్‌న్యూస్ :**ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి,ప్రాణాలర్పించి,అమరజీవైన మహాపురుషుడని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షుడు శ్రీఘాకోళ్ళపు బాబి కొనియాడారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఆదివారం ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపం,సమితి రోడ్డు సెంటర్,బస్టాండ్ సెంటర్‌లలో పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా గాంధీ బోధించిన సత్యము,అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతంకృషిచేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కమిటీ చైర్మన్ డాక్టర్ పి.కృష్ణా రావు,పొలిటికల్ వైస్ చైర్మన్ తమ్మన సాయిప్రసాద్,మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు ఎండూరి పవన్ కుమార్, యువజన సంఘం అధ్యక్షుడు కొత్త సుబ్బు,గమిడి ఆనంద్ శ్రీఘాకోళ్ళపు రాధాకృష్ణ,బొడ్డు కృష్ణ,తమ్మన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కలక్టరేట్‌లో పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఆదివారం ఉదయం కలెక్టరేట్‌లో అమరజీవి పొట్టి శ్రీరాములు గారి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా రెవిన్యూ అధికారి టి సీతారామ మూర్తి, తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా డి ఆర్వో టి సీతారామ మూర్తి మాట్లాడుతూ, భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం నిరాహార దీక్ష చేపట్టి, ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కోసం ప్రాణత్యాగం చేసిన గొప్పవ్యక్తి పొట్టి శ్రీరాములు అన్నారు. 1901 మార్చి 16 న పడమటిపల్లి, నెల్లూరు జిల్లాలో జన్మించారు. నేడూ ఆయన 125 వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందన్నారు. అ మరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలను స్మరిస్తూ ప్రతి ఏడాది మార్చి 16 న రాష్ట్ర ప్రభుత్వం ఆయన జన్మ దినాన్ని రాష్ట్ర వేడుకగా జరుపుకోవడం జరుగుతోందని పేర్కొన్నారు. లక్ష్య సాధనలో అటువంటి వ్యక్తుల నుంచి స్ఫూర్తి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారి బి శశాంక, కలక్టరేట్ ఇతర కార్యాలయాల అధికారులు, ఉద్యోగులు, ఏ బి సి డబ్లయువోలు ముత్యాల సుబ్బారావు, పి రామకృష్ణ, హెచ్డబ్లయువోలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు అన్నదానంలో పాల్గొన్న భక్తులు





**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆదివారం దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మీ ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చు భక్తులకు అన్నప్రసాద వితరణ దేవస్థానం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ కె విజయలక్ష్మి తెలుపుతూ పెద్దాపురం పట్టణానికి చెందిన కెప్టెన్.రవి ప్రతి ఆదివారం ఈ అన్నదానానికి అరటిపండ్లను ఉచితంగా అందజేస్తానని ఆయన తెలిపారని, అలాగే ఈ అన్నదానానికి విరివిగా భక్తులు విరాళాలు ఇచ్చి సహకరించవలసిందిగా అసిస్టెంట్ కమిషనర్ కె. విజయలక్ష్మి కోరారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** అమరజీవి పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16న నెల్లూరు జిల్లా పడమటపల్లి గ్రామంలో జన్మించిన పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించి అమరజీవి అయిన మహా పురుషుడు అని విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు కారణభూతుడయ్యాడని అన్నారు. ప్రేమ ,వినయం, నిస్వార్థత, సేవ మూర్తిభవించిన స్వరూపమే శ్రీరాములు అని అన్నారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కోసం జీవితాంతం కృషి చేసిన మహానీయుడు అని అన్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాలలో పలుమార్లు జైలు శిక్ష అనుభవించారని వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, అడబాల రత్న ప్రసాద్, కుమార్ యాదవ్, చింతపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కందుల దుర్గేష్‌పై వైసీపీ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

**-పెరవలి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు పిప్పర రవి**



**పెరవలి, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ అధ్యక్షుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని అహకారం తో విమర్శించిన జగన్ ను ఉద్దేశించి జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభలో కౌంటర్ వ్యాఖ్యలు చేసిన మంత్రి దుర్గేష్ పై వైసీపీ చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి అని పెరవలి మండలం జనసేన పార్టీ నాయకులు హెచ్చరించారు. మార్చి 16వ తేదీ ఆదివారం పెరవలి లో మండల పార్టీ అధ్యక్షుడు పిప్పర రవికుమార్ నాయకత్వంలో సమావేశమైన జనసేన నాయకులు మంత్రి దుర్గేష్ కు అండగా నిలిచారు. ఈ సందర్భంగా పిప్పర రవికుమార్ మాట్లాడుతూ నీతికి, నిజాయితీకి మారుపేరు కందుల దుర్గేష్ అని అన్నారు. 1950 లోనే మంత్రి దుర్గేష్ తాత గారు ఎమ్మెల్యే అని అన్నారు. తూర్పు గోదావరి జిల్లా జనసేన అధ్యక్షులు గా బాధ్యత స్వీకరించి, జిల్లాలో 34 సీట్లను కూటమిప్రభుత్వం గెలుచుకోవటంలో జనసేన జిల్లా అధ్యక్షులుగా కీలక పాత్ర పోషించిన దుర్గేష్ పై వైసీపీ అక్కసు వెళ్ళగక్కుతుంది అని దుయ్య పట్టారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీసీఎం పవన్ కళ్యాణ్ ల ఆశీస్సులుతో పర్యాటక శాఖ ను అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్న దుర్గేష్ పై వ్యక్తిగత వ్యాఖ్యలు చేస్తే తగిన గుణపాఠం చెపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తులా చినబాబు, జనసేన మండల నాయకులు నందిప చక్రవర్తి, రేలంగి రాజేష్, సంగీత నాగు, అడ్డగర్ల శక్తీబాబు, చిట్టిడిత్రిమూర్తులు,ఆకుల సుబ్బారాయుడు, పోపోపు శ్రీను,మారిశెట్టి రాంబాబు,పూడి శంకర్, గోపి, కప్పల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ పోస్టల్ సంఘం కార్యవర్గం ఎన్నిక




**కాకినాడ, మేజర్‌న్యూస్ :** భారతీయ మజ్దూర్ సంఘ్ యొక్క అనుబంధ సంస్థ అయిన భారతీయ పోస్టల్ అసోసియేషన్ కాకినాడ గ్రూప్ సి సమావేశం ఆదివారం నాడు స్థానిక కాస్మో పోలిటిన్ క్లబ్లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిఎంఎస్ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ ఎం.జగదీశ్వరరావు మరియు గ్రూప్ సి సర్కిల్ కార్యదర్శి వెంకయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పోస్టర్ డిపార్ట్మెంట్లో జరుగుతున్న అనేక అంశాల మీద చర్చించారు. ముఖ్యంగా ప్రస్తుతం డిపార్ట్మెంట్లో కొత్తగా వస్తున్న పథకాలు మరియు సాంకేతిక మార్పులపై చర్చించారు.

అలాగే ఏపీ సర్కిల్ లెవెల్ సెమినార్ నిర్వహించారు. ఈ సమావేశానికి ఏపీ సర్కిల్ నలుమూలల నుండి అన్ని కమిటీల ప్రెసిడెంట్, కార్యదర్శులు హాజరయ్యారు. ఈ సమావేశంలో విశాఖపట్నం రీజనల్ గ్రూప్ సి డివిజనల్ రిప్రజెంటేటివ్‌గా కే సత్తిబాబు మరియు సూపర్వైజర్ అసోసియేషన్ రీజనల్ రిప్రజెంటేటివ్‌గా పిఆర్ వెంకటేశ్వరరావును ఎన్నుకున్నారు. అనంతము కాకినాడ గ్రూప్-సి ప్రెసిడెంట్‌గా టి.జగదీష్‌ను, కార్యదర్శిగా బి.అప్పారావును, కోశాధికారిగా ఓ.సత్య నారాయణను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సిహెచ్ వెంకటేష్,కాళీమాత, కే.బ్రహ్మానంద రెడ్డి, పీఆర్వీరావు, కే.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## చింతలూరు నూకాంభిక అమ్మవారి జాతర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే సత్యానందరావు



**చింతలూరు, మేజర్ న్యూస్ :** చింతలూరు నూకాంభిక అమ్మవారి వార్షికోత్సవం సందర్భంగా ఘనంగా నిర్వహించనున్న ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేసేందుకు వివిధ శాఖల అధికారులతో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సమీక్ష నిర్వహించారు. ఆర్డీఓ శ్రీకర్,డీఎస్పీ సుంకర మురళీ మోహన్,అసిస్టెంట్ కమీషనర్ వి సత్యనారాయణ పాల్గొన్న ఈ సమావేశంలో సత్యానందరావు మాట్లాడుతూ ఈ నెల 28 నుండి జరగుతున్న అమ్మవారి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు, భద్రత కల్పించాలని అధికారులను ఆదేశించారు. అమ్మవారి ఉత్సవాల సమయం దగ్గర పడుతుండటంతో ఆలయ ప్రాంగణంలో మరియు, భక్తులు వచ్చే మార్గంలో చేపట్టిన పనులు పూర్తి చేయాలని అధికారులను కోరారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అమ్మవారి జాతర మహోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నామని సత్యానందరావు తెలిపారు. అనంతరం అమ్మవారి ఆలయం ఎదురుగా 12 లక్షల రూపాయలతో షెడ్డు నిర్మాణం చేస్తున్న దాత దాసరి అమ్మిరాజును అభినందించారు. అలాగే వివిధ పనుల నిమిత్తం లక్ష రూపాయలు విరాళం ఇచ్చిన వట్టికూటి సతీష్,60 వేల రూపాయలు విరాళం ఇచ్చిన చంద్రు శ్రీనులను ఎమ్మెల్యే సత్యానందరావు అభినందించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోమవారం మార్చి 17న కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్

- కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యలు పరిష్కార వేదిక పి జి ఆర్ ఎస్ కార్యక్రమం మార్చి 17 వ తేదీ సోమవారం యధా విధిగాకలక్టరేట్‌డివిజన్, మండల కేంద్రంలో, మునిసిపల్ కార్పొరేషన్ పురపాలక సంఘం పరిధిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరేట్లో అదే విధంగా డివిజన్, మునిసిపల్, మండల కేంద్రంలో ఉదయం 10.00 నుంచి మ.1.00 వరకు ప్రజల నుంచి పీజీఆర్ఎస్ అర్జీలను స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక అధికారులు, జిల్లా, డివిజన్ మండల, మునిసిపల్ క్షేత్ర స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశారు.

# ప్రమాదకర పరిస్థితుల్లో... పాఠశాల భవనంపై !

- పట్టు తప్పితే అంతే...
- ప్రమాదకర పరిస్థితుల్లో పాఠశాల భవనం పై పనిచేస్తున్న విద్యార్థులు
- పిఠాపురం ఆర్ఆర్బి హెచ్ఆర్ పాఠశాలలో ఘటన




**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు ప్రమాదకర పరిస్థితుల్లో పాఠశాల భవనం పైకిక్కి పనిచేస్తున్న ఘటన పిఠాపురం ఆర్ఆర్ బి హెచ్ఆర్ పాఠశాలలో చోటు చేసుకుంది. విద్యార్థులు పాఠశాల భవనం పైకెక్కిన వీడియోలు, ఫోటోల దృశ్యాలు స్థానిక సోషల్ మీడియాలో వైరల్ గా మారి మీడియా ప్రతినిధులకు చిక్కాయి. జరిగిన ఘటనపై ఆరా తీయగా పిఠాపురం స్థానిక ఆర్ఆర్ బి హెచ్ఆర్ పాఠశాలలో శనివారం జరిగినట్టుగా తెలుస్తుంది. పాఠశాల విద్యార్థులను ప్రమాదకర పరిస్థితుల్లో... ఎటువంటి భద్రతా (సేఫ్టీ) చర్యలు చేపట్టకుండా పాఠశాల భవనాల పైకెక్కి శుభ్రం చేయించడంపై పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పాఠశాల పరిశుభ్రత కార్యక్రమం చేపట్టడం జరిగిందని, అందులో భాగంగానే విద్యార్థులతో శుభ్రం చేయించామని ఉపాధ్యాయులు చెబుతున్నారు. అదుపుతప్పి ఏదైనా జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని, ప్రమాదకర పరిస్థితుల్లో పాఠశాల భవనంపై విద్యార్థులతో పని చేయించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉపాధ్యాయులపై మరియు సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ వినిపిస్తుంది. పాఠశాలలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించాలనుకుంటే పాఠశాల క్రీడా ప్రాంగణం మరియు తరగతి గదులు వంటివి శుభ్రం చేయించాలి కాని... పాఠశాల భవనం పై ప్రమాదకర పరిస్థితిలో పని చేయించడం సరికాదన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు చేపట్టి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. జరిగిన ఘటనపై మండల విద్యాశాఖ అధికారులను వివరణ కోరెందుకు ఫోన్ ద్వారా ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

## ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టిన ఎస్.ఐ మౌనిక



**పెద్దాపురంరూరల్,మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం దివిలి గ్రామంలో మాంసం, చేపలు వ్యాపారస్తులు బ్రిడ్జి, రోడ్డుకు ఇరు వైపులా, వ్యాపారాలు సాగించడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ సమస్య నెలకొంటున్న విషయం విదితమే. కాగా ఆదివారం ఉదయం పెద్దాపురం ఎస్. ఐ మౌనిక దివిలి గ్రామంలో ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి ప్రత్యేక చర్యలను చేపట్టారు. బ్రిడ్జ్ పై మరియు బ్రిడ్జికి ఇరువైపులా చేపలు, మాంసం తదితర వ్యాపారాలు సాగించే పలు వ్యాపారస్తులకు హెచ్చరిక జారీ చేస్తూ, ట్రాఫిక్‌కి అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలను చేపట్టారు. ట్రాఫిక్ సమస్య కారణంగా ఆ మార్గం మీదుగా ప్రయాణించే పలువురు ప్రయాణికులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఎస్ఐ మౌనిక స్పందించి ట్రాపిక్ సమస్య నివారణకు చర్యలు చేపట్టడం పట్ల పలువురు ఎస్.ఐ నీ అభినందించారు.

## శ్రీ పొట్టి శ్రీరాములు 124వ జయంతి



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** ప్రయుక్త రాష్ట్రాల పితామహుడు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన మహనీయుడు శ్రీ పొట్టి శ్రీరాములు 124వ జయంతి సందర్భంగా మాజీ మంత్రివర్యులు మాజీ పార్లమెంటు సభ్యులు జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోట నరసింహం గారి ఆదేశాల మేరకు జగ్గంపేటలో గల వాసవి కళ్యాణ మండపం నందు ఉన్న పొట్టి శ్రీరాములు గారి విగ్రహానికి పూల మాలలు వేసి అంజలి ఘటించారు ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గణేష్ రాజా, టౌన్ అధ్యక్షులు కాపవరపు ప్రసాద్, జగ్గంపేట నియోజకవర్గ యువత అధ్యక్షులు నకిరెడ్డి విష్ణు, నియోజకవర్గ శ్రామిక విభాగం అధ్యక్షులు గుర్రం మహాలక్ష్మి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూమాడ గణపతి, సప్ప రఘు, బోండా కాశి ,గాది కృష్ణ, బండి నాగేశ్వరరావు, సాపిరెడ్డి సత్తిబాబు, పల్లపాటి రాజు, మేడిశెట్టి సింహాచలం ,రావుల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## మధురం మధురం మన ఆత్మీయ బంధం...



**పిఠాపురం,మేజర్ న్యూస్ :** మధురం మధురం మన ఆత్మీయ బంధం అంటూ... 50 సంవత్సరాల క్రితం కలిసి ఐటిఐ చదువుకున్న విద్యార్థులంతా ఒకచోట చేరి స్వర్ణోత్సవ ఆత్మీయ కలయిక కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నారు. 1974 – 76లో ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో ఐటిఐ చదువుకున్న వారంతా... బృంద సభ్యుడు కసిరెడ్డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పిఠాపురం నుండి రాపర్తి వెళ్ల రహదారిలో ఉన్న గ్రీన్ ఫీల్డ్ ఫామ్ హౌస్ నందు స్వర్ణోత్సవ ఆత్మీయ కలయిక పేరుతో 16, 17 తేదీలలో రెండు రోజుల వేడుకలను ఏర్పాటు చేసుకున్నారు. 50 సంవత్సరాల తర్వాత మధురం మధురం మన ఆత్మీయ బంధం కలయికతో రెండు రోజులు ఈ గార్డెన్లో రెండు రోజులు ఉండనున్నా మని, ఈ స్వర్ణోత్సవ సందడికి ఏర్పాటుకు మూడు సంవత్సరాల సమయం పట్టిందని వారు చెబుతున్నారు.

## ఐలవ్‌యు సామర్లకోట బోర్డు ఏర్పాటు




**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట రింగ్ సెంటర్ వద్ద నూతనంగా నిర్మించిన గడియారం రింగ్ రోడ్డు సర్కిల్లో ఐ లవ్ యు సామర్లకోట ప్రత్యేక బోర్డుని రూపకల్పన చేశారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో మొదలైన గడియారం రింగ్ రోడ్డు సెంటర్ పనులు వైసపీ ప్రభుత్వ హయాంలో నిలిచిపోయాయి. ఎమ్మెల్యే చినరాజప్ప ఆధ్వర్యంలో ఆధునీకరణ పనులు ప్రారంభి ఇటీవల పూర్తి చేశారు. పలువురు సామర్లకోట పట్టణ వాసులు సూచిక వద్ద సెల్ఫీలు దిగేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు.

# అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మండలం

– పట్టించుకోని అధికారులు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ప్రశాంతతకు మారుపేరు ఆత్రేయపురం మండలం ఇలాంటి మండలంలో బార్‌కల్చర్ తయారవుతుంది. హెూటల్స్, పాన్‌షాప్‌లు, పకోడీ షాపులు,ఎక్కడపడితే అక్కడ బహిరంగంగా మద్యం సేవిస్తూ దర్శనమిస్తున్నారు. ఇంత జరుగుతున్న ఏ ఒక్క అధికారి దానిపై దృష్టి సారించిన సంఘటనలు ఏ ఒక్కటి కనబడదు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో జోరుగా పేకాట, కోడిపందాలు అడ్డు అదుపు లేకుండా సాగిపోతున్నాయి. కొన్ని సందర్భాల్లో పేకాట, కోడిపందాలు శిబిరాల పై అధికారులు దాడులు చేస్తున్నా, వాటిని కట్టుదిట్టంగా అడ్డుకోవడంలో విఫలమవుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. పేకాట శిబిరాలపై పక్కా సమాచారంతో అధికారులు వెళ్లి దాడులు చేసిన వెనువెంటనే అధికార పార్టీ నాయకుల నుండి వస్తున్న రాజకీయ ఒత్తిడిలతో పోలీసులు కేసులు నీరుగారుస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. పేకాట, కోడి పందాలు శిబిరాలపై దాడులు చేస్తున్నప్పటికీ పందెం రాయుళ్లు పరారయ్యారని చెప్పుకొస్తున్నారు. మోటర్ బైక్లు దొరికినా గ్రామ నాయకులు చెబితే చాలు వదిలేస్తున్నారు.


ఉన్నతాధికారులకు స్థానిక పోలీసులు కళ్ళకు గంతలు కడుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. స్వాధీనం చేసుకున్న బైకులు కూడా స్టేషన్ బెయిల్‌పై విడుదల చేస్తుండడంతో మండల పరిధిలోని ర్యాలి, వెలిచెరు, లొల్ల, బొబ్బరలంక, ఉచ్చిలి, నార్కెడిమిల్లి, కట్టుంగ, ఆత్రేయపురం తదితర గ్రామాల్లో పేకాట, కోడిపందాలు అడ్డు అదుపు లేకుండా సాగిపోతున్నాయి అని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫలానా మనిషి దొంగతనం చేశాడని చెప్పినా, అధికారుల దృష్టికి తీసుకువచ్చినా పట్టించుకున్న పాపాన పోలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైన జిల్లా అధికారులు యువత పెడత్రోవ పడకుండా పూర్తి స్థాయిలో జుదాన్ని అరికట్టాలని, కోడిపందేలు, పేకాట, గుండాటలపై ఉక్కుపాదం మోపి మండలంలో జరుగుతున్న జూదాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఆలయ అర్చకునికి "అర్చక సేవా వైభవ రత్న" అవార్డు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం శ్రీ రుక్మిణి సత్య భామ సమేత వేణుగోపాల స్వామి ఆలయ అర్చకులు విజయ జనార్ధనాచార్యులకు అర్చక సేవ వైభవ రత్న అవార్డు లభించింది. పిఠాపురం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి హైదరాబాద్ హరిహర కళాభవన్ నందు సర్. సివి. రామన్ అకాడమి సేవా సాంస్కృతిక సంస్థ సభ్యుల ఆధ్వర్యంలో 33వ ఉగాది వార్షికోత్సవముల ప్రారంభం సందర్భంగా... సువర్ణ ఘంటా కంకణ మరియు గోల్డ్ మెడల్‌తో విజయ జనార్ధనాచార్యులను సత్కరించి అర్చక సేవ వైభవ రత్న బిరుదు ప్రధానం చేశారు. వేణుగోపాల స్వామి ఆలయం మరియు ఇతర దేవాలయాల అభివృద్ధి, సమాజ సేవలకు గాను ఈ పురస్కారం లభించినట్లు అవార్డు గ్రహీత విజయ జనార్ధనా చార్యులు తెలియజేశారు. సంస్థ ప్రధాన కార్యదర్శి మహేంద్రవాడ వెంకటేశ్వరరావు, సినీ నటులు కోట శంకర్రావు చేతుల మీదుగా అవార్డు మరియు ప్రశంసా పత్రం అందించారు. సర్టివికెట్స్ అందించారు. ఈ అవార్డు ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో వేణుగోపాల స్వామి ఆలయ భక్తులు కిరణ్ కుమార్ దంపతులు, తీడా సూర్యనారాయణ కుమారులు, తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్షతోనే ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం







– శ్రీరాములు పట్టుదల, ధైర్య సాహసాలు నేటి యువతకు ఆదర్శం

– రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** పొట్టి శ్రీరాములు 58రోజులుదీక్ష, ప్రాణ త్యాగం కారణంగానే ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీ, బాయిలర్స్, ఇన్సూరెన్స్, మెడికల్ సర్వీస్ శాఖల మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.ఆదివారం స్వతంత్ర సమరయోధుడు, ఆంధ్రప్రదేశ్ అవతరణ మూలపురుషుడు అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కాకినాడ సీబీఎం కూడలిలోని పొట్టి శ్రీరాముల కాంస్య విగ్రహానికి రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీస్ శాఖల మంత్రి వాసంశెట్టి సుభాష్, ట్రైనీ కలెక్టర్ హెచ్‌ఎస్. భావన, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మల బాబు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి ఎం.లల్లి, ఇతర అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం కారణంగానే ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయిందన్నారు. ఆయన కృషి కారణంగానే నేడు తెలుగు మాట్లాడే మనమంతా స్వేచ్ఛగా, సగౌరవంగా జీవిస్తున్నామని ఆయన తెలిపారు. పొట్టి శ్రీరాములులోని పట్టుదల, ధైర్య సాహసాలు, దేశ స్వాతంత్ర్యంలో ఆయన చేసిన కృషి నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.ట్రైనీ కలెక్టర్ హెచ్‌ఎస్ భావన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణలో పొట్టి శ్రీరాములు కీలక పాత్ర పోషించారన్నారు. భారతదేశానికి, ఆంధ్ర రాష్ట్రానికి పొట్టి శ్రీరాములు అందించిన సేవలను, ఆయన జీవిత విధానాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని ఆయన చూపించిన బాటలో పయనించాలని ఆమె తెలిపారు. కుడా చైర్మన్ తుమ్మల బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అవతరణ మూలపురుషుడైన అమరజీవి పొట్టి శ్రీరాముల త్యాగనిరతిని భావితరాలకు విశదపరిచేలా ఆయన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న బీసీకార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు, జిల్లా వెనుకబడిన తరగతులు సంక్షేమ శాఖ సిబ్బంది,వివిధ ప్రజా సంఘాల నాయకులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యలపై త్వరలో ఉద్యమ కార్యచరణ

– అఖిల భారత దివ్యాంగుల హక్కుల వేదిక



**కాకినాడ,మేజర్‌న్యూస :** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని దివ్యాంగుల సమస్యలు దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని దీనిపై త్వరలో ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని అఖిల భారత దివ్యాంగుల హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖండవిల్లి భరత్ కుమార్ అన్నారు. ఆదివారం కాకినాడ సాంబమూర్తి నగర్‌లోని ప్రభుత్వ అంధుల ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న అంధులను ఆయన పరామర్శించారు. ఈ ఆయన సందర్భంగా మాట్లాడుతూ భవనం శిథిలమై పెచ్చులు ఊడి పడడం వల్ల అంధులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. దివ్యాంగుల సంక్షేమ శాఖకు శాశ్వత అసిస్టెంట్ డైరెక్టర్ ను నియమించాలని ప్రభుత్వం రిమాండ్ చేశారు. ఇన్చార్జిల పాలనాలో దివ్యాంగుల సంక్షేమం అటకెక్కిందని దుయ్యబుట్టారు. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ స్పందించి అక్కడున్న వారిని వేరే చోటకి కోరారు. లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయం వద్ద దివ్యాంగుల సంఘాలతో కలిసి నిరసన చేపడుతామన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

– మండలంలో పరీక్ష రాయనున్న 911 మంది విద్యార్థులు
– పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమలు
– విద్యార్థులకు మౌలిక వసతులు ఏర్పాటు



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** ఈ నెల 17 నుండి జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు పరీక్షా కేంద్రాలవద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి ఎమ్.హరిప్రసాద్ తెలిపారు.మండల పరిధిలోని ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను మండల విద్యాశాఖ అధికారులు ఎమ్.హరి ప్రసాద్,కె.లీలావతి లు శనివారం పరిశీలించారు.ఈ పరీక్షలు ఈ నెల 17 నుండి 31 వ తేది వరకు జరుగుతాయన్నారు.కొత్తపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 240, ప్రభుత్వ జూనియర్ కాలేజిలో 220,జిల్లా ప్రజా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 191,వానపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 125,చప్పిడి వారి పాలెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 135 విద్యార్థుల చొప్పున మండలంలో మొత్తం 911 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు.అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమలులో ఉంటుందని సూచించారు. అలాగే పరీక్ష రాసే విద్యార్ధులకు సౌకర్యార్థము కేంద్రాల వద్ద త్రాగునీటి సౌకర్యము,ఫర్నిచర్, ఫ్యాన్లు,లైట్లు,టాయిలెట్ సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కొత్తపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సి.సి టీవీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి చేరుకునే విధంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించారని తెలిపారు.ఈ పరిశీలనలో బాయ్స్ హై స్కూల్ చీఫ్ సెక్రటరీ ఎస్.వి.బి శేఖర్ రావు,డిపార్ట్మెంట్ ఆఫీసర్ ఆర్.రాధాకృష్ణ,బాయ్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రంకిరెడ్డి రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## మందేశ్వరస్వామికి భక్తుల తైలాభిషేకాలు



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర (శనేశ్వర)స్వామి వారి దేవస్థానంలో శనివారం సందర్భంగా భక్తులు పోటెత్తారు.తెల్లవారుజాము నుండి స్వామి వారికి ప్రాతఃకాల అర్చన నిర్వహించి,అనంతరం భక్తులచే తైలాభిషేకాలు,సర్వ దర్శనములు జరిపించారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇంఛార్జి ఆలయ సహాయ కమిషనర్,కార్య నిర్వహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేశారు.తైలాభిషేకముల ద్వారా రూ.1,35,825,అలాగే అన్న ప్రసాదం విరాళాలుగా రూ.36,621 ఆదాయం వచ్చినట్లు ఆయన తెలియజేశారు.